పారదర్శక పాలనే ప్రభుత్వ లక్ష్యం

• 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో మంత్రి ఉషశ్రీచరణ్

కళ్యాణదుర్గం రూరల్: రాజకీయాలకతీతంగా పారదర్శక పాలన అందించడమే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. మండలంలోని గరుడాపురం ,కుర్లపల్లి గ్రామాల్లో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. గతంలో చంద్రబాబు పాలనలో పథకాలు ఇంటికే వచ్చేవి కావని ప్రజలకు వివరించారు. ప్రస్తుతం సచివాలయ, వలంటీర్ వ్యవస్థతో అన్ని పథకాలు నేరుగా ఇంటి ముంగిటకే అందిస్తున్నామన్నారు. జగనన్నను మళ్లీ సీఎం చేసుకుంటేనే పేదలకు న్యాయం జరుగుతుందనే విషయాన్ని అందరు గుర్తెరగాలన్నారు. అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, ఆసరా, రైతుభరోసా ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో పథకాలు అందిస్తున్నామన్నారు. ఇంత చేస్తున్నా టీడీపీ నాయకులు మీవద్దకు వచ్చి మాయమాటలు చెబితే వాటిని తిప్పికొట్టండని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మారు తమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగలక్ష్మి, ఎంపీడీఓ బాలాజీ, ఎంఈఓ విజయకుమారి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, నాయకులు ఆంజనేయులు, హనుమంతరాయుడు, ఓబన్న, భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మంచి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతివ్వండి

రాయదుర్గం రూరల్: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారం చేపట్టిన మూన్నేళ్లలో 98 శాతం నెరవేర్చి, సంక్షేమ పథకాల ద్వారా మంచి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతివ్వాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని జుంజురాంపల్లి సచివాలయ పరిధిలో ఉన్న రేకులకుంట గ్రామంలో మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కాపు భారతి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, జంగం కార్పొరేషన్ డైరెక్టర్ పుష్పావతి, ఎంపీపీ విద్యావతి , జెడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జునతో కలిసి విప్ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శక పాలన అందిస్తున్న జగనన్న సంస్కరణలు చారిత్రాత్మకమన్నారు. నలభై ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు వయస్సు పెరిగే కొద్దీ దిగజారి పోతున్నారన్నారు. టీడీపీ ఓటేస్తే ప్రస్తుత పథకాలన్నీ పంగనామాలు పెట్టి, జన్మభూమి కమిటీలకు పెత్తనం కట్టబెట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రిస్వామి రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మల్లికార్జున, ఎంపీటీసీలు మఠం సురేష్ , అరుణ్ కుమార్, మండల కో ఆప్షన్ సభ్యులు దివాకర్ బాషా, రేకులకుంట శివారెడ్డి, బోరోవెల్ నాగిరెడ్డి, క్రిష్టారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ప్రకాష్ రెడ్డి, లాలుస్వామి, రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ మఠం కుమారస్వామి, మఠం జగదీష్ , మఠం మహేష్ , హనుమంతరాయుడు, కొల్లన్న, కెంచానపల్లి బుజ్జి, మురారి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలో చేరిక

రేకులకుంట గ్రామం టీడీపీకి చెందిన హరిజన సాకప్ప కుటుంబ సభ్యులు దివాకర్ బాషా సాక్షిగా వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా సాకప్పను ప్రభుత్వ విప్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలన ఆకట్టుకోవడంతో పార్టీలో చేరినట్లు సాకప్ప తెలిపారు.



కళ్యాణదుర్గం రూరల్: గరుడాపురంలో బుక్‌లెట్ అందజేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్



రాయదుర్గం రూరల్: బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

జగనన్న సంక్షేమ పాలన బాగుంది



నా కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా ఇప్పటి వరకూ రూ.3,11,552 లబ్ధి చేకూరింది. వైఎస్సార్ బీమా, సున్నా వడ్డీ, వైఎస్సార్ ఆసరా, రైతు భరోసా, పంటల బీమా తదితర పథకాలందుతున్నాయి. పార్టీల కతీతంగా పారదర్శకంగా పథకాలు అందిస్తున్న జగనన్న సంక్షేమ పాలన బాగుంది. వచ్చే ఎన్నికల్లో ఆయనకు అండగా ఉంటాం.

– కొడికె చిక్కమ్మ, రేకులకుంట, రాయదుర్గం

సీఎం జగనన్న మేలు మరువలేం



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పలు సంక్షేమ పథకాలు అందాయి. వితంతు పింఛన్‌తో పాటు వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, రైతు భరోసా, డ్వాక్రా రుణమాఫీ, పంటల బీమా అంతా కలిపి రూ.1.92 లక్షలు లబ్ధి నేరుగా అందింది. ఇంతకన్నా నాకు ఏమి కావాలి. సీఎం జగనన్న మేలు మరువలేం.

– అలివేలమ్మ, కుర్లపల్లి, కళ్యాణదుర్గం

రూ.80 లక్షలతో గాలి గోపురాల నిర్మాణం



క్రేన్‌తో గోపురాలను నిర్మించే రాళ్లను లారీ నుంచి దింపుతున్న దృశ్యం



గోపుర నిర్మాణానికి ఉపయోగించే రాయికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కూడేరు: దక్షిణ భారత దేశంలోనే ప్రసిద్ధిగాంచిన శివాలయాల్లో ఒక్కటిగా పేరు గాంచిన కూడేరులోని శివపార్వతుల కోడు లింగాల సంగమేశ్వర ఆలయంలో సుమారు రూ.80 లక్షలతో ఉత్తరం-దక్షిణం వైపు గాలి గోపురాలను నిర్మించనున్నట్లు నిర్వాహకులు బళ్లారికి చెందిన బసన్న గౌడ్ తెలిపారు. మంగళవారం గోపురాల నిర్మాణానికి ఉపయోగించే పెద్ద పెద్ద రాళ్లను బెంగళూరు నుంచి లారీల్లో ఆలయం వద్దకు తీసుకువచ్చారు. ఆ రాళ్లకు అర్చకుడు మహేష్ పూజలు నిర్వహించారు. నిర్మాణదాత మాట్లాడుతూ సంగమేశ్వరుడి ఆశీస్సులతో తమ సంకల్పం నెరవేరడంతో గాలి గోపురాలు నిర్మించి, మొక్కు తీర్చుకుంటామన్నారు. గ్రామస్తులు, భక్తులు ఆయనకు అభినందనలు తెలుపుతూ నిర్మాణంలో తామూ కూడా సహాయంగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ సేవాకమిటీ సభ్యులు క్రిష్టప్ప, వెంకటయ్య, రామాంజనేయులు, శివమాలధారులు పాల్గొన్నారు.

పంచాయతీలకు కరెంటు షాక్..!

కణేకల్లు: పంచాయతీలకు విద్యుత్‌శాఖ కరెంట్ షాక్ ఇచ్చింది. విద్యుత్ బకాయిలు చెల్లించాలని పలుమార్లు శాఖ అధికారులు మొరపెట్టుకున్నా... పంచాయతీ అధికారులు స్పందించకపోవడంతో చేసేదేమీ లేక బకాయిలు పడిన పంచాయతీలకు కరెంట్ సరఫరా నిలిపేశారు. కణేకల్లు మండలంలో మొత్తం 18 గ్రామ పంచాయతీలున్నాయి. ఐదు గ్రామ పంచాయతీలు మినహా మిగిలిన 13 గ్రామ పంచాయతీలకు కరెంటు సరఫరా పూర్తిగా బంద్ చేశారు. కణేకల్లు మేజర్ గ్రామ పంచాయతీ రూ.5.43 కోట్లు విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి ఉండగా... 13 గ్రామ పంచాయతీలు రూ.2.50 కోట్ల వరకూ బిల్లులు చెల్లించాల్సి ఉందని సమాచారం. ఉరవకొండ ఏడీఏ గురురాజ్ మంగళవారం సాయంకాలం కణేకల్లుకు వచ్చి అక్కడ ఆధికారులతో చర్చించి బకాయిలున్న పంచాయతీలకు విద్యుత్ సరఫరా ఆపేయాలని ఆదేశించారు. దీంతో స్థానిక సిబ్బంది వీధిలైట్లకు కరెంటు సరఫరాను నిలిపేశారు. కణేకల్లుతోపాటు బిదరకుంతం, గుడిదేడు, మాల్యాం, ఎన్.హనుమాపురం, రచ్చుమర్రి, యర్రగుంట, పూలచెర్ల, గోపులాపురం, బెణికల్లుతోపాటు మరో 3 పంచాయతీలకు విద్యుత్ సరఫరా నిలిపేయంతో ఆయా గ్రామాల్లో అంధకారం నెలకొంది.

గ్రామానికి రహదారి సౌకర్యం



గతంలో అధ్వానంగా ఉన్న రహదారి



పూర్తయిన రహదారి

రాయదుర్గం: కణేకల్లు మండలంలోని జక్కలవడికి నుంచి హనుమాపురానికి వెళ్లే రహదారి దారుణంగా దెబ్బతిని ప్రయాణీకుల పాలిట నరకప్రాయంగా మారింది. దారి మరమ్మతు విషయంపై గత టీడీపీ ప్రభుత్వ హయాంలోపాలకుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోలేదు. ఇటీవల గ్రామ పర్యటనకు వచ్చిన ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డిని ఆయా గ్రామాల ప్రజలు కలిసి సమస్య విన్నవించారు. వెంటనే ఆయన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి రూ.1.50 కోట్ల నిధులు రాబట్టేలా కృషి చేశారు. 5.50 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణపు పనులు వెంటనే మొదలు పెట్టేలా చర్యలు చేపట్టారు. దీంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, విప్ కాపు రామచంద్రారెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

కళ్యాణదుర్గం: పట్టణంలోని గరుడాపురం రోడ్డు వద్ద ఇందిరమ్మ కాలనీలో బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి కార్యాలయ ప్రతినిధులు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు.

డి హీరేహాళ్ (రాయదుర్గం): డి హీరేహాళ్ మండలంలోని కాదలూరులో బుధవారం ఉదయం 6:30 గంటలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎమ్ వన్నూరుస్వామి, ఎంపీడీఓ బాస్కర్‌బాబు మంగళవారం తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు హాజరు కావాలని వారు కోరారు.

విడపనకల్లు: మండలంలోని గడేకల్లు గ్రామంలో బుధవారం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలన్నారు.

వైభవంగా జాతర ఉత్సవాలు





బొమ్మనహాళ్: అలంకరణలో దేవమ్మ దేవి, గంగజలాన్ని ఊరేగింపుగా తీసుకొస్తున్న గ్రామస్తులు



శెట్టూరు: కాళ్ల గట్టమ్మ దేవతను దర్శించుకుంటున్న మంత్రి ఉషశ్రీచరణ్

బొమ్మనహాళ్: మండలంలోని శ్రీధరఘట్ట గ్రామంలో దేవమ్మ దేవి ఊరి దేవర వేడుకలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నూతనంగా ప్రతిష్ఠించిన అమ్మవారికి మంగళవారం నుంచి ఊరి దేవర వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం గంగజలాన్ని డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం రుద్రాభిషేకం చేశారు. అలాగే బొడ్రాయికి జలాభిషేకం చేపట్టారు. అర్ధరాత్రి నుంచి జాతర ప్రారంభిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు.

కాళ్ల గట్టమ్మను దర్శించుకున్న మంత్రి

శెట్టూరు: మండల కేంద్రంలోని కాళ్ల గట్టమ్మ గ్రామ దేవతను మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ దర్శించుకున్నారు. మంగళవారం కాళ్ల గట్టమ్మ జాతరకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి స్థానిక నాయకులు, ప్రజలతో కలసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీపీ ఒక్మీదేవి గృహంలో ఏర్పాటు చేసిన విందు స్వీకరించారు. అమ్మవారికి గ్రామస్తులు జ్యోతులు సమర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ సోమనారెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నం కిష్టప్ప, సర్పంచ్‌లు, పెరుగు తిమ్మరాజు, కుమార్, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు బొమ్మణ్ణ రమేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంతరగంగలో పెద్దమ్మ దేవర

కూడేరు: మండలంలోని అంతరగంగలో మంగళవారం గ్రామ దేవత పెద్దమ్మ దేవరను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి క్షీరాభిషేకం చేసిన అనంతరం పట్టు వస్త్రాలు, పుష్పాలతో అలంకరణ చేశారు. గ్రామస్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు.

ఘనంగా మారెమ్మ జాతర

బెళుగుప్ప: మండలంలోని రమనేపల్లిలో మంగళవారం గ్రామ దేవత మారెమ్మ అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చన, పుష్పాలంకరణ, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద గంద దీపోత్సవం అనంతరం మేటి బోనాలను అమ్మవారికి సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచ్ రమేష్, గ్రామ పెద్దలు అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉరవకొండ రూరల్ సీఐ శేఖర్ ఆధ్వర్యంలో ఎస్ఐ రామకృష్ణయ్య సిబ్బందితో కలసి బందోబస్తు నిర్వహించారు.



కూడేరు: అంతరగంగలో విశేష పూజలందుకున్న పెద్దమ్మ అమ్మవారు



బెళుగుప్ప: రమనేపల్లిలో మారెమ్మ అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

క్లుప్తంగా

పకడ్బందీగా టౌన్ బ్యాంకు ఎన్నికలు



టౌన్ బ్యాంకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తున్న ఎన్నికల అధికారి

ఉరవకొండ: ఉరవకొండ కో–ఆపరేటివ్ టౌన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తామని ఎన్నికల అధికారి బాలగంగాధర్ తెలిపారు. మంగళవారం స్థానిక టౌన్ బ్యాంకులో ఎన్నికల నోటిఫికేషన్‌ను ఆయన విడుదల చేశారు. ఈసందర్భంగా కో–ఆపరేటివ్ సబ్ డివిజనల్ అధికారి రవికుమార్, బ్యాంకు సీఈఓ కరణం వేదమూర్తితో కలసి ఆయన మాట్లాడారు. నోటిఫికేషన్ ప్రకారం ఈ నెల 21న నామినేషన్ల స్వీకరణ (ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 వరకు), 22న నామినేషన్ల పరిశీలన, 23న నామినేషన్ల ఉపసంహరణ, అదే రోజు అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తామన్నారు. 29న ఎస్కే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ నిర్వహిస్తామన్నారు. ఫలితాలు అదే రోజు సాయంత్రం ప్రకటిస్తామన్నారు. టౌన్ బ్యాంకు పరిధిలో మొత్తం 4,132 మంది ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

కణేకల్లు: స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10 గంటలకు చిక్కణ్ణేశ్వర స్వామి ఫంక్షన్ హాలులో ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఆ క్లబ్ అధ్యక్షుడు వేలూరు మరియప్ప, కార్యదర్శి చాంద్‌బాషా, సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతపురానికి చెందిన సవీరా ఆస్పత్రి సౌజన్యంతో శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. కార్డియాలజీ, ఆర్థో, ఐ స్పెషలిస్ట్, గైనిక్ డాక్టర్లు హాజరవుతారన్నారు.

మండల సమావేశం రేపు

కూడేరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ముక్తిఫా కమల్ బాషా మంగళవారం విలేకరులకు తెలిపారు. సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఎండీయూ ఆపరేటర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

కణేకల్లు: మండలంలోని రచ్చుమర్రి, ఆదిగానిపల్లి, గంగలాపురం, కొత్తపల్లి, కణేకల్లుక్రాస్, మాలెంపల్లి గ్రామాల్లో బియ్యం పంపిణీ కోసం ఎండీయూ ఆపరేటర్ పోస్టు భర్తీ చేస్తున్నామని, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ రజాక్‌వలీ మంగళవారం తెలిపారు. 7వ తరగతి ఉత్తీర్ణత డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారు ఈ పోస్టుకు అర్హులన్నారు. దరఖాస్తు ఫారాన్ని ఎంపీడీఓ కార్యాలయం లేదా తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

విద్యార్థినికి అభినందన



విద్యార్థిని దిల్షాద్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కళ్యాణదుర్గం: స్థానిక ఎస్వీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని దిల్షాద్ ఖోఖోలో ప్రతిభ చాటింది. మంగళవారం కళాశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జయరామిరెడ్డి, పీడీ నాగేష్, అధ్యాపకుడు అంజనేయరెడ్డి క్రీడాకారిణిని అభినందించారు. కర్నూలులో ఈనెల 23న నిర్వహించే యూనివర్సిటీ సౌత్‌జోన్ టోర్నమెంట్ లో ఖోఖో పోటీలకు విద్యార్థిని ఎంపికైనట్లు వారు తెలిపారు.

ఈ- క్రాప్ నమోదు వేగవంతం చేయండి

విడపనకల్లు: ఈ–క్రాప్ నమోదును వేగవంతం చేయాలని తహసీల్దార్ బ్రహ్మయ్య సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్‌బీకేలో తహసీల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఈ–పంట నమోదు కార్యక్రమంపై వ్యవసాయాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది మొత్తం 18,500 ఎకరాల్లో రైతులు సాగు చేశారని, 10,500 ఎకరాలు ఈ క్రాప్ నమోదు చేసినట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. మిగతా పొలాల్లో కూడా ఈ పంట నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్ వ్యవసాయాధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి పెన్నయ్య, ఏఈఓ రాఘవేంద్ర, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, వీఏఏలు, వీఏఓలు పాల్గొన్నారు.

'రుణ సాయం పెంచాలి'

కళ్యాణదుర్గం రూరల్: జగనన్న పక్కా ఇళ్ల లబ్ధిదారులకు రుణ సహాయం పెంచాలని సీపీఐ నాయకులు కోరారు. పట్టణంలోని కురుకుంటో జగనన్న కాలనీని మంగళవారం ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, నాయకులు ఓంకార్, బషీర్ తదితరులు సందర్శించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పుడు అందిస్తున్న సాయంకన్నా మరింత పెంచాలన్నారు.

నేషనల్ వెబినార్‌ను సద్వినియోగం చేసుకోండి



నేషనల్ వెబినార్ కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం: స్థానిక ఎస్వీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 23న ఫ్యూచర్ నెట్‌వర్క్స్ అనే అంశంపై భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే నేషనల్ వెబినార్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ జయరామిరెడ్డి సూచించారు. స్థానిక కళాశాలలో మంగళవారం వెబినార్‌కు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వెబినార్ కన్వీనర్ డాక్టర్ సూర్య నాగిరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో నెట్‌వర్క్‌లు మన ఆర్థిక వ్యవస్థ, సమాజానికి ఎంతో కీలకంగా ఉపయోగపడతాయన్నారు. టెలికం రంగం 3జీ నుంచి 4జీకి మారాక ఇంటర్నెట్ అందరి అరచేతిలోకి వచ్చిందన్నారు. భవిష్యత్తులో వర్చువల్ మెటావర్స్ లోకం టే మనుగడ లేదన్నారు. డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులు, అధ్యాపకులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన వారు 9491155894, 9491546997 నంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్, కో కన్వీనర్ జీఎల్ఎన్ ప్రసాద్, సెక్రటరీ సుధాకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల నిర్లక్ష్యం

బ్రహ్మసముద్రం: మండలంలోని భైరవానితిప్ప గ్రామ సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుండడం సరికాదని సర్పంచ్ శెట్టిగారి మంజునాథ్ అన్నారు. మంగళవారం సచివాలయ ఉద్యోగులు ఉదయం 11.00 గంటలైనా విధులకు హాజరుకాలేదు. వివిధ పనుల నిమిత్తం సచివాలయానికి వచ్చిన ప్రజలు ఉద్యోగులు ఎవరూ లేకపోవడంతో వెనుతిరిగారు. దీంతో గ్రామ సచివాలయానికి వెళ్లిన సర్పంచ్ శెట్టిగారి మంజునాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాన్ని కొందరు ఉద్యోగులు నీరుగారుస్తున్నారన్నారు. సచివాలయం, వలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని ఆయన సూచించారు.

పలకలు, పుస్తకాల పంపిణీ



విద్యా సామగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం: మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్ట ఆర్టీటీ పాఠశాలలో మంగళవారం అమెరికాలో ఉన్న ఎస్ఆర్‌ఓ టి.దివ్య తన సొంత ఖర్చుతో చిన్నారులకు పలకలు, పుస్తకాలు పంపిణీ చేసినట్లు బంధువు, ఉపాధ్యాయులు శేఖర్ తెలిపారు. ఎస్ఆర్‌ఓ దివ్య తల్లిదండ్రులు గంగలక్ష్మి, రత్నయ్య వర్ధంతి సందర్భంగా విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఆత్మకూరు మండలం గొరిదింద్ల ఎంపీపీ స్కూల్ టీచర్‌గా పనిచేస్తున్న తన చెల్లెలు మీదుగా అందజేయడం సంతోషంగా ఉందని శేఖర్ తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ జిల్లా సహకార సంఘం అధికారి మారెన్న, హోంగార్డు మారెన్న, ఆర్టీటీ సీనియర్ ఉపాధ్యాయులు రాములక్ష్మి, స్థానికులు హనుమంతప్ప, తిమ్మన్న, ఇబ్రహీం, కౌన్సిలర్ వన్నూరుస్వామి, డీలర్ తిమ్మారెడ్డి, నాగమ్మ, అంజినమ్మ, పద్మ, విజయమ్మ, వన్నూరక్క పాల్గొన్నారు.